# 36

# హిజ్కియా చేసిన తప్పు

## (యెషయా 39)

హిజ్కియా రాజు యొక్క అనారోగ్యం మరియు తిరిగి అతడు బాగుపడడం గురించిన సమాచారం బబులోనువరకు పాకింది, అక్కడనుండి అతన్ని చూడడానికి ప్రతినిధులు దూతలు వచ్చారు. ఈ సమయంలో అతడు ఎంతో బుద్ధిహీనంగా ప్రవర్తించాడు.

### హిజ్కియా యొక్క అతిశయము: శతృవుకు తన సంపద ఐశ్వర్యాలను బహిరంగముగా బట్టబయలు చేశాడు (39:1-4)

ఆ కాలమందు బబులోనురాజును బలదాను కుమారుడునైన మెరోదక్బలదాను హిజ్కియా రోగియై బాగుపడిన సంగతి విని పత్రికలను కానుకను అతని యొద్దకు పంపగా హిజ్కియా దూతలు వచ్చిన మాట విని వారిని లోపలికి రప్పించి, తన యింటనేమి రాజ్యమందేమి కలిగిన సమస్తవస్తువులలో దేనిని మరుగు చేయక తన పదార్థములు గల కొట్టును వెండి బంగారములును గంధవర్గములను పరిమళ తైలమును ఆయుధశాలను తన పదార్థములలో నున్న సమస్తమును వారికి చూపించెను. పిమ్మట ప్రవక్తయైన యెషయా రాజైన హిజ్కియాయొద్దకు వచ్చి – ఆ మనుష్యులు ఏమనిరి? నీయొద్దకు ఎక్కడనుండి వచ్చిరి? అని యడుగగా హిజ్కియా – బబులోనను దూరదేశమునుండి వారు వచ్చియున్నారని చెప్పెను. నీ యింట వారేమేమి చూచిరని అతడడుగగా హిజ్కియా – నా పదార్థములలో దేనిని మరుగుచేయక నా యింటనున్న సమస్తమును నేను వారికి చూపించియున్నాననెను.

"బలదాను కుమారుడు మరియు బబులోను రాజైన మెరోదక్బలదాను హిజ్కియాకు ఉత్తరాలు బహుమతి పంపించాడు" (1 వచనం). క్రీ.పూ. 722 సంవత్సరంలో ఇశ్రాయేలు ఉత్తర భాగాలు కూలి పతనమైన తర్వాత మెరోదక్బలదాను అష్షూరుపై తిరగబడి బబులోనుకు రాజైనాడు. బబులోను రాజుల జాబితాలో అతని గురించి పేర్కొనబడింది. తర్వాత వ్రాయబడిన సంక్షిప్త వృత్తాంత గ్రంథములయందు[1] అతని పేరు మార్దుక్పలనిది అని వ్రాయబడింది. Jack P. Lewis గారు యిలా చెబుతున్నారు: మొదటిగా యితని పేరు తిగ్లత్పిలేసెరు III అని రాజుల పేర్ల జాబితాల్లో కనబడుతుంది మరియు నిమ్రోదు చిత్ర ప్రతుల్లో[2] సార్గన్ II బబులోనుపై తన పట్టును దాదాపు పన్నెండు సంవత్సరాలు కోల్పోయాడు. క్రీ.పూ. 703వ సంవత్సరములో సన్హెరీబు పరిపాలన కాలంలో బబులోను రాజు అతనిపై తిరుగుబాటు చేశాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు హిజ్కియా నొద్దకు ఒక దూతను పంపించాడు. ఈ రాయబారి ముఖా రాజు తన భయంకరమైన రోగాన్నుండి బాగుపడినందున అతణ్ణి అభినందించడానికి పంప బడింది. కాని యిది రెండు విధాలుగా ఉద్దేశింపబడింది. ఒకటి అతణ్ణి అభినందించడం, రెండవది అష్షూరుకు వ్యతిరేకంగా అతడు తిరగబడడానికిని ప్రోత్సహింపబడింది. రెండవ దినవృత్తాంతముల గ్రంథంలో యిలా ఉన్నది, "అతని దేశము

ఆశ్చర్యముగా వృద్ధినొందుటను గూర్చి విచారించి తెలిసికొనుటకై బబులోను అధిపతులు అతని యొద్దకుపంపిన రాయబారుల విషయములో అతని శోధించి, అతని హృదయములోని ఉద్దేశమంతయు తెలిసికొనవలెనని దేవుడతని విడిచిపెట్టెను" (32:31).

బబులోను రాజునొద్దనుండి ఉత్తరాలు పారితోషికాలు, బహుమానాలు అందుకోడానికి హిజ్కియా సంతోషించాడు (2 వచనం). గుర్తింపులేని యింత చిన్న దేశమైన యుదా రాజ్యమును మహా గొప్ప బబులోను రాజ్యము గుర్తించ గలిగిందంటే చిన్న విషయం కాదు. రాజు యొక్క బుద్ధిహీనత తన రాజ్య సంపదను ప్రదర్శింపజేసి పొరపాటు చేయుటకు నడిపించింది. Homer Hailey గారు ఎంతో వివేకంతో యిలా అంటున్నారు, "పితరుడైన దావీదు శరీరాశకు లోనైనట్లు మరియు సాలొమోను బోగభాగ్యాలకు శరీర ఎలా సలకుతోనైనట్లు యూదా రాజుల్లో ఎంతో ఘనులనబడినవారిలో ఒకడైన హిజ్కియా పొగడ్తలకు, గర్వానికి లోనైపోయాడు."[3]

ఈ సంఘన జరిగినవెంటనే ఆ బబులను దూతల గురించి హిజ్కియాను ప్రశ్నించడానికి దేవుడు యెషయాను పంపించాడు. అతడిలా అడిగినాడు, "పిమ్మట ప్రక్తయైన యెషయా రాజైన హిజ్కియా యొద్దకు వచ్చి – ఆ మనుష్యులు ఏమనిరి? నీ యొద్దకు ఎక్కడనుండి వచ్చిరి? అని యడుగగా హిజ్కియా – బబులోనను దూరదేశమునుండి వారు వచ్చియున్నారని చెప్పెను. నీ యింట వారేమేమి చూచిరని అతడడుగగా హిజ్కియా – నా పదార్థములలో దేనిని మరుగుచేయక నా యింటనున్న సమస్తమును నేను వారికి చూపించియున్నాననెను" (3, 4 వచనాలు).

## దైవ సమాంతరం:
## చెరను గురించిన ప్రవచనము (39:5–8)

> అంతట యెషయా హిజ్కియాతో నిట్లనెను – యెహోవా సెలవిచ్చు మాట వినుము – రాబోవు దినములలో ఏమియు మిగులకుండ నీ యింటనున్న సమస్తమును, నేటివరకు నీ పితరులు సమకూర్చి దాచిపెట్టినది అంతయును బబులోను పట్టణమునకు ఎత్తికొని పోవుదురని సైన్యముల కధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. మరియు నీ గర్భమందు పుట్టిన నీ పుత్రసంతును బబులోనురాజు నగరునందు నపుంసకులగా చేయుటకై వారు తీసికొనిపోవుదురు. అందుకు హిజ్కియా – నీవు తెలియజేసిన యెహోవా ఆజ్ఞ చొప్పున జరుగుట మేలే; నా దినములలో సమాధాన సత్యములు కలుగునుగాక అని యెషయాతో అనెను.

"సైన్యములకధిపతియగు యెహోవా వాక్కును" యెషయా హిజ్కియాకు ఎంతో నమ్రతతో ప్రకటించాడు (5 వచనం). బబులోను దూతలకు హిజ్కియా చూపించిన ధనరాసులు నిక్షేపాన్ని బబులోనుకు కొనిపోబడతాయి, దాంతోపాటు ఆ తరంలో అతని తరువాతి వారిని కూడ తీసికొనిపోతారు (6 వచనం). ఈ బబులోను చెర అనబడిన దాని గురించి యెషయా ప్రవచించిన ప్రవచనం 120 సంవత్సరాల తర్వాత క్రీ.పూ. 586 సంవత్సరాల్లో సంభవించింది. బైబిలు దేవుని ప్రేరేపణవల్ల వచ్చింది అన్న సత్యాన్ని నమ్మని అనేకమంది పండితులు, ఈ సంఘటన జరిగిన తర్వాతనే ఈ విషయాలు వ్రాయబడినవని చెబుతారు. ఎలాగైతేనేం, జనములు దేవుని నమ్మి ఇశ్రాయేలీయులకు యిదంతా అచ్చంగా యెషయా

ప్రవచనమే అని నమ్మడానికి ఎలాంటి ఆటంకంలేదు. యెషయా గనుక తన స్వంత జ్ఞానం మీద ఆధారపడి యున్నట్లయితే అష్షూరు యెరూషలేమును నాశనం చేస్తుంది అంటూ వ్రాసియుండేవాడే.

ఈ వచనాల్లోయున్న ప్రవచనం యొక్క ప్రాముఖ్యత శ్రేష్ఠత నెరవేరిన తీరు, దీన్నంత 2 దినవృత్తాంతములు 36:18, 19లో గమనించగలం:

> బబులోను రాజు పెద్దవేమి చిన్నవేమి దేవుని మందిరపు ఉపకరణములన్నిటిని, యెహోవా మందిరపు నిధులలోనిదేమి, రాజు నిధులలోనిదేమి, అధిపతుల నిధులలోనిదేమి, దొరికిన ద్రవ్యమంతయు బబులోనునకు తీసికొనిపోయెను. అదియుగాక కల్దీయులు దేవుని మందిరమును తగులబెట్టి, యెరూషలేము ప్రాకారమును పడగొట్టి, దానియొక్క నగరులన్నిటిని కాల్చివేసిరి. దానిలోని ప్రశస్తమైన వస్తువులన్నిటిని బొత్తిగా పాడుచేసిరి.

ఈ ప్రవచనాలన్నియు మనం గమనించిన రీతిగా ప్రారంభ అధ్యాయాలనుండి రాబోవు అధ్యాయాలకు యెషయా ప్రవచనంలకు ఒక వంతెనలా నిలుస్తున్నాయి (40-66 అధ్యాయాలు), తీర్పునుండి ఆదరణకు ప్రవక్త పని విధానాన్ని మార్చుకొన్నాడు.

యెషయా యొక్క తగ్గింపును 8వ వచనంలో కొందరు గమనిస్తున్నారు.[4] అతడు కేవలం తనలోతానే అలా చూచాయిగా అనుకుంటున్నాడేమో అనిపిస్తుంది అంటే "పరిస్థితులన్ని యధావిధిగా హాయిగా సాగిపోతున్నప్పుడు యిక భవిష్యత్తులో జరిగే వాటి విషయం చింతించే అవసరమేముంది" అని అంటున్నట్లున్నది.

---

సూచనలు

[1]ఈ ప్రతులు బబులోను తవ్వకాల్లో లభించాయి, యివి లేఖనాల్లో ఉన్న రాజుల పేర్లను ప్రస్తావిస్తుంది. (James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament,* 3d ed. [Princeton: Princeton University Press, 1969], 272-73.) [2]Jack P. Lewis, *Archaeological Backgrounds to Bible People* (Grand Rapids, Mich.: Baker Book House, 1971), 74. [3]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 321-22. [4]Ibid., 323; Clyde M. Woods, *People's Old Testament Notes: Isaiah* (Henderson, Tenn.: Woods Publications, 2002), 168.

---

## వాక్యభాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ నమ్మిక లేక రాజీపడడం ❖❖❖
### (39వ అధ్యాయం)

హిజ్కియా యొక్క రోగము గురించి అతడు కోలుకోవడం గురించి బబులోను రాజైన మెరోదక్బలదాను విన్నాడు. అతడు అతనికి "కొన్ని పత్రికలను కానుకను" (1 వచనం) పంపించాడు. మరి ఆ పత్రికలో ఏం వ్రాయబడిందో మనకైతే తెలియదు. ఒకవేళ అష్షూరు వారిమీదకి మనిద్దరం కలసి దండెత్తుదాం అన్న సంధిసందర్భపు మాటలున్నాయేమో. వాస్తవానికి అవి ఏదో దురుద్దేశాలతో మాత్రం అందించబడ్డాయి.

ఇలాంటి సత్కారం ప్రశంసలు హిజ్కియాకు అందడాన్ని బట్టి అతనెంతో అదొక గొప్పపొగడ్తగా భావించి ఉప్పొంగి పోయాడు. ఇక ఈ బబులోనీయులకే తన తడాకా ఏంటో తనెంత గొప్పవాడో చూపించుకోవాలనుకున్నాడు. ఇక్కడ వాక్యమేమి చెబుతుందంటే,

> హిజ్కియా దూతలు వచ్చిన మాట విని వారిని లోపలికి రప్పించి, తన యింటనేమి రాజ్యమందేమి కలిగిన సమస్తవస్తువులలో దేనిని మరుగు చేయక తన పదార్థములు గల కొట్టును వెండి బంగారములును గంధవర్గములను పరిమళ తైలమును ఆయుధశాలను తన పదార్థములలోనున్న సమస్తమును వారికి చూపించెను (2 వచనం).

ఆ అతిశయం ఎంత వరకు దారి తీసిందంటే బబులోను వారికి యూదా సంపద సామర్థ్యాలను బట్టి బయలుచేయడం జరిగింది. అతడు ఆత్మ ద్వారా యిలా ప్రకటించాడు, "రాబోవు దినములలో ఏమియు మిగులకుండ నీ యింటనున్న సమస్తమును, నేటివరకు నీ పితరులు సమకూర్చి దాచిపెట్టినది అంతయు బబులోను పట్టణమునకు ఎత్తికొని పోవుదురని సైన్యముల కధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (6 వచనం). అతడు తనకున్న సౌభాగ్యాన్నంతా వారికి చూపించడం ద్వారా హిజ్కియా వారితో నిత్య నిబంధన సంధిచేసినట్లున్నది. అంటే యెహోవాను నమ్ముకోడానికి బదులు హిజ్కియా బబులోను వారి ప్రణాళికలకు దాసోహమైనాడు. ఇక యూదా నాశనానికి అదొక సూచనగాయున్నది.

తన ప్రజలు వారి విమోచనకోసం అన్యదేశాల (పరాయి) మీద దృష్టినుంచడం దేవునికిష్టంలేదు. యూదా దేవుని శక్తియందు ఆయన జ్ఞానమునందు ముఖ్యంగా ఆయన ప్రేమ నమ్మకతలయందు పూర్తి నమ్మకం కలిగియున్నది. బబులోను నుంచి రాయభారీలు అనేక బహుమతులతో అతనివద్దకు వచ్చినప్పుడు హిజ్కియా యెక్కడలేని డంబముతో అతిశయంతో నిండిపోయాడు. వారు తమతో తాను చేయికలపడానికి వారు తననే ఎన్నుకున్నది చూచి మరీ గర్వంతో విర్రవీగినాడు. ఇక వారి పొగడ్తలు మరీమరీ అతన్ని ఉప్పొంగ చేశాయి. ఆ రాజ్య భారాన్ని అతడు తన శక్తి సామర్థ్యాలకు కనబరచి ఆకట్టుకోవడానికి వారు తనను ఎన్నుకోవడంలో చాలా సరైన నిర్ణయం తీసుకున్నారని స్పష్టం చేశాడు, వెంటనే తన సంపదనంతటిని వారికి చూపించాడు. ఈ సందర్భంలో దేవుని ప్రవక్త అనబడిన యెషయా హిజ్కియాను గద్దిస్తూ అతడు దేవుని అభయ హస్తంమీద మాత్రమే మనం కొనవలసి యుండవలసిందానికి బదులు బబులోనువంటి శక్తి పై ఆధారపడడం బాగుగాలేదని హెచ్చరించాడు.

ఇక యెషయాగారి మాట వమ్ముచేయక దేవునినుండి అతని ద్వారా తనకు అందిన హెచ్చరికను అంగీకరించాడు హిజ్కియా. అతనిలా ప్రత్యుత్తరమిచ్చాడు "నీవు తెలియజేసిన యెహోవా ఆజ్ఞ చొప్పున జరుగుట మేలే" (8ఎ వచనం). వాస్తవానికి హిజ్కియా చాలామంచి వ్యక్తి కాని ఈ సందర్భంలో మాత్రం అవివేకంగా తప్పుడు నిర్ణయం తీసుకున్నాడు. ఎప్పుడైతే అతడు తను చాలాతొందరపాటుతో వ్యవహరించాలని ఒప్పించబడినాడో వెంటనే దేవునినుండి వచ్చే సందేశానికి శిరసావహించాడు.

2వ దినవృత్తాంతముల గ్రంథాన్ని చదివినట్లయితే యూదాకు మరో రాజైన అసా కూడ యిలాంటి సంఘటనే జరిగింది, అతడు ఆరాము (సిరియా) రాజైన బెన్హదదు వెండి బంగారములు బహుమతులు చెల్లించాడు. అలా చెల్లించి తాను ఇశ్రాయేలు రాజైన బయెషా

యుద్ధమునకు వెళ్ళుచున్నందున బెన్హదదు కూడ తనతో చేయికల్పవలసిందిగా కోరినాడు. బెన్హదదు ఈ ఒప్పందానికి అంగీకరించాడు, వారిద్దరు కలసి బయెషాను ఓడించారు. ఆసా తాననుకున్నది నెరవేర్చుకున్నాడు, సాధించాడు, ఎలాగైతేనేం ప్రవక్తయైన హనానీ అతనితో యిలా చెప్పినాడు, "ఆ కాలమందు దీర్ఘదర్శియైన హనానీ యూదా రాజైన ఆసాయొద్దకు వచ్చి అతనితో ఈలాగు ప్రకటించెను – నీవు నీ దేవుడైన యెహోవాను నమ్ముకొనక సిరియా రాజును నమ్ముకొంటివే? సిరియా రాజుయొక్క సైన్యము నీ వశమునుండి తప్పించుకొనిపోయెను" (2 దినవృత్తాంతములు 16:7).

అతడు కేవలం దేవునిమీద ఆధారపడి ఉన్నట్లయితే అంతకంటే ఎన్నో గొప్ప విజయాలెన్నో అతనికి లభించియుండేవని చెప్పబడినాడు. తర్వాత హనానీ ఎంతో స్పష్టంగా కుండ బద్దలు కొట్టి చెప్పినట్టుగా ఒక వాస్తవాన్ని చెబుతున్నాడు. అది విశ్వాసులైనవారందరు తప్పక కంఠత పెట్టవలసిన వాక్యం: "తనయెడల యథార్థహృదయముగలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది" (2 దినవృత్తాంతములు 16:9ఎ). తర్వాత రాజుతో యిలా అన్నాడు, "యీ విషయమందు నీవు మతి తప్పి ప్రవర్తించితివి గనుక ఇది మదలుకొని నీకు యుద్ధములే కలుగును" (2 దినవృత్తాంతములు 16:9బి). దేవుడు మనద్వారా తన శక్తిని ప్రదర్శించుకోవాలని చూస్తుంటే మనకై మనం మన శక్తి ప్రదర్శించడం ఆయనకిష్టంలేదు. ఆయన కన్నులు ఈ భూలోకమంతయు సంచారము చేస్తూ ఎవరికైతే సరైన తగ్గింపు హృదయమున్నదో వారి జీవితాల ద్వారా తన శక్తిని ప్రదర్శించవలెనని యున్నాడు.

హిజ్కియా చేసిన తప్పుల్లో, జీవిత విధానంలో అతడు చేసిన నిర్ణయాల్లో మనలను మనం చూసుకుంటున్నామా? దేవుని మీద ఆధారపడడానికి బదులు మనుష్యుల జ్ఞానం తెలివితేటలు శక్తియుక్తుల మీదనే మనం ఆధారపడుచున్నామనే పాపంలో మనం కూడ పడవచ్చు. "చూడండి నా చుట్టూ దేవుని ప్రజలు, భక్తిగల ప్రజలున్నారు. నాకు శోధన లెందుకువస్తాయి"? మన బద్ధశత్రువైన "సైతానుతో మనం యుద్ధం ఎలా చేయాలనుకుంటున్నాం"? మనం మన శరీర బలాన్ని ఆధారం చేసుకొని వాడితో యుద్ధానికి తలపడుతున్నామా? మనుష్య జ్ఞానాన్ని ఆధారం చేసుకొని పోరాడుతున్నామా లేక ప్రభువు యొక్క శక్తినిబట్టి పోరాడుతున్నామా?

ఈ లోకంలో మనం దేవునిమీద గాక మనిషి యొక్క శక్తి సామర్థ్యాలమీద ఆధారపడి ముందుకు సాగడం చూడ్డానికెంతో సుళువుగా ఉంటుంది. గాని అది చాలా పెద్ద పొరపాటు సుమా! ఈ వాక్యభాగం మన వ్యక్తిగత జీవితాలకు అనువదించుకోవడం ఎంతో మేలుకరంగా ఉంటుంది. తన ప్రజలు తన దగ్గర తనమీద ఆధారపడియుండాలని దేవుని కోరకయైయున్నది. మనం శత్రువుయొక్క వలయంలో చిక్కుకొనియున్నాము అందుచేత మనకు కవలసిందల్లా దేవుని శక్తి, ఆయన జ్ఞానము, ప్రేమ అప్పుడే తప్పించుకోగలం. మనం మన దేవునిపై ఆధారపడి మాత్రమే విజయం పొందగలం. దేవునితో చేయికలిపి గెలవడానికి ఎవరైతే ప్రయత్నిస్తారో అప్పుడు మనిషి యొక్క శక్తి సామర్థ్యాలు మంటగలిసిపోతాయి. రండి మన పూర్తి నమ్మిక దేవునిపై మాత్రమే ఉంచుదాము సుమా!